క్లుప్తంగా

పేదల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం



సంక్షేమ వివరాలతో కూడిన బోర్డును ఆవిష్కరిస్తున్న నాయకులు

ప్యాపిలి: పేదలు అభివృద్ధి చెందాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షులు బొర్రా మల్లికార్జునరెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు మద్దయ్య అన్నారు. మండల పరిధిలోని ఊటకొండ గ్రామంలో సర్పంచ్ శాబోలు వెంకటేశ్వరమ్మ అధ్యక్షతన సోమవారం పల్లెకు పోదాం కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ అన్ని గ్రామాలకు రోడ్లు, తాగు నీరు తదితర సౌకర్యాలను కల్పిస్తున్న ఘనత ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డికి దక్కుతుందన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు రామకృష్ణారెడ్డి, ప్రకాశ్ రెడ్డి, శింబిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్య, వైద్య రంగానికి పెద్దపీట



పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు

బనగానపల్లె: సీఎం వైఎస్ జగన్ పాలనలో విద్య, వైద్య రంగానికి పెద్దపీట వేస్తున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ జనార్దన్‌రెడ్డి తెలిపారు. సోమవారం ఏపీకి సీఎం జగన్ ఎందుకు కావాలి కార్యక్రమం నిర్వహించారు. సచివాలయం వద్ద సంక్షేమ పథకాల ఫ్లెక్సీతో పాటు పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఇంటింటికి వెళ్లి ఆయా కుటుంబాలకు అందిన సంక్షేమ పథకాల గురించి వివరించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు రామసుబ్బారెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, ప్రతాప్‌రెడ్డి, ఎంఎల్‌ఓ మధుసుధాకర్, పంచాయతీ కార్యదర్శి వేదవతి పాల్గొన్నారు.

ఎలక్ట్రీషియన్ కోర్సులకు మూడు నెలల శిక్షణ

డోన్: ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఐటీఐలో మూడు నెలల పాటు ఎలక్ట్రీషియన్ డొమెస్టిక్ సొల్యూషన్ టెక్నికల్ కోర్సులో నిరుద్యోగులకు శిక్షణ ఇవ్వనున్నట్లు డోన్ స్కిల్ హబ్ కోఆర్డినేటర్ గోపినాథ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 10వ తరగతి ఆపై విద్యార్హత కలిగిన 18 ఏళ్ల నుంచి 35 ఏళ్లలోపు వయసు కలిగిన నిరుద్యోగులు అర్హులన్నారు. శిక్షణ తర్వాత జాబ్‌మేళా ద్వారా ఉద్యోగావకాశాలు కల్పిస్తామన్నారు. ఆసక్తి ఉన్న వారు 9542643747 సంప్రదించాలని ఆయన కోరారు.

ప్యాపిలిలో నేడు బుగ్గన పర్యటన



నేడు మంత్రి ప్రారంభించనున్న నాలుగులైన్ల రహదారి

ప్యాపిలి: ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి మంగళవారం ప్యాపిలిలో పర్యటించనున్నట్లు వైఎస్సార్‌సీపీ నాయకులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రూ.16 కోట్లతో విస్తరించిన నాలుగు లైన్ల రహదారిగా ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. అదే రహదారిపై 5 కిలోమీటర్లు పాదయాత్ర చేయనున్నారన్నారు. అనంతరం షాదీఖానా, ఆర్టీసీ బస్టాండ్, ఆర్‌అండ్‌బీ అతిథి గృహాన్ని మంత్రి ప్రారంభించనున్నట్లు నాయకులు తెలిపారు.

బడిఈడు పిల్లలు బడిలో ఉండాలి



డ్రాప్ అవుట్ విద్యార్థికి నగదు అందజేస్తున్న దృశ్యం

డోన్ టౌన్: బడిఈడు పిల్లలు బడిలో ఉంటేనే సమాజంలో విద్యతో పాటు అభివృద్ధి సాధ్యపడుతుందని మండల విద్యాధికారి ప్రభాకర్ అన్నారు. బడి బయట ఉన్న విద్యార్థులను బడిలో చేర్పేందుకు ప్రభుత్వం తీసుకున్న చర్యలను స్వాగతించి బడిలో డ్రాప్ అవుట్ విద్యార్థులకు న్యాయవాది ఆలా మోహన్‌రెడ్డి తన వంతుగా ఒక్కో విద్యార్థికి రూ.5 వేల చొప్పున ముగ్గురికి అందజేశారు. స్థానిక ఎంఈఓ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో న్యాయవాది ఆలా మోహన్‌రెడ్డిని ఎంఈఓ అభినందించారు. కార్యక్రమంలో ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ వలిబాషా ఉన్నారు.

బాధ్యతల స్వీకరణ

బేతంచెర్ల: డోన్ మండలానికి చెందిన వైకేపీ ఏపీఎం రామాంజనేయులు బేతంచెర్ల మండల ఇన్‌చార్జ్ ఏపీఎంగా డీఆర్‌డీఏ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సోమవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ విధులు నిర్వహిస్తున్న ఏపీఎం శ్రీనివాసులు నంద్యాలకు బదిలీ అయ్యారు.

కైలాస వాసా.. కరుణించవయ్యా!

కార్తీక మాసం కడ సోమవారం శివాలయాలు భక్తులతో పోటెత్తాయి. నెల రోజుల పాటు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించుకున్న భక్తులు చివరి సోమవారం ఆలయాలకు చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకుని మొక్కులు తీర్చుకున్నారు. కైలాసా వాసా కరుణించవయ్యా అంటూ శివుడిని వేడుకున్నారు.

- శివనామ స్మరణతో మారుమ్రోగిన ఆలయాలు
- కార్తీక కడ సోమవారం కావడంతో శివాలయాలకు పోటెత్తిన భక్తులు



యాగంటిలో భక్తుల భారీ క్యూలైన్



ముచ్చట్ల మల్లికార్జునస్వామి ఆలయంలో స్వామి వారి దర్శనం కోసం బారులు తీరిన భక్తులు

బనగానపల్లె రూరల్: కార్తీకమాస చివరి సోమవారం సందర్భంగా యాగంటి క్షేత్రానికి భక్తులు పోటెత్తారు. ఈఓ చంద్రశేఖర్‌రెడ్డి, చైర్మన్ తోట బుచ్చిరెడ్డిల ఆధ్వర్యంలో అర్చకులు ఉమామహేశ్వరులకు పూజలు నిర్వహించారు. భక్తులు ముందుగా పెద్ద పుష్కరిణిలో కార్తీక స్నానాలు ఆచరించి ఆలయ ప్రధాన ధ్వజస్తంభంతో పాటు పరిసర ప్రాంతంలో కార్తీక దీపాలు వెలిగించి పూజలు చేశారు. అనంతరం ఆలయంలో ఏక శిలారూపంలో కొలువైన శివపార్వతులను, నందీశ్వరుడిని, వెంకటేశ్వర స్వామి గుహ, వీరబ్రహ్మంగారి గుహలను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు ఉమామహేశ్వర నిత్యాన్నదాన సంస్థ ఆధ్వర్యంలో పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి చేతుల మీదుగా అన్నదానం చేపట్టారు. అంతకుముందు ఆలయంలోని స్వామివారిని ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి దర్శించుకున్నారు.

నేల బెలుం.. భక్తజనసంద్రం

కొలిమిగుండ్ల: బందార్లపల్లె సమీపంలోని పురాతన నేల బెలుం మల్లేశ్వరస్వామి ఆలయ పరిసరాలు భక్త జనసంద్రంతో నిండిపోయాయి. కార్తీక మాసం కడ సోమవారం సందర్భంగా తిరునాలకు భక్తులు వేలాదిగా తరలివచ్చారు. పానిమట్టంపై సాలగ్రామం రూపలో కొలువైన స్వామిని అలంకరించి తెల్లవారు జామున విశేష పూజలు నిర్వహించారు. అంకిరెడ్డిపల్లె వైఎస్సార్‌సీపీ నాయకుడు కేపీ రామ్మోహన్‌రెడ్డి రూ.లక్ష వెచ్చించి బెంగళూరు నుంచి తెప్పించిన పూలతో ఆలయాన్ని తీర్చిదిద్దారు. ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు.

ఓంకారేశ్వరుని సన్నిధిలో..

సంజామల: మండలంలోని అక్కంపల్లె గ్రామ సమీపంలో ఉన్న నయనాలప్ప క్షేత్రంలో చివరి సోమవారం సందర్భంగా తిరునాలను భక్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు. పార్వతీ పరమేశ్వరుల కల్యాణం, ధ్వజారోహన, స్వామి వార్ల గ్రామోత్సవం చూసి భక్తులు తరించారు. ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ మల్కిరెడ్డి వెంకట సుబ్బరెడ్డి, ఆళ్లగడ్డ డీఎస్పీ వెంకటరామయ్యలు హాజరై ఓంకారేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అట్టహాసంగా బండలాగుడు పోటీలు

బనగానపల్లె రూరల్/సంజామల: కార్తీకమాస చివరి సోమవారం సందర్భంగా బనగానపల్లె మండలంలోని పసుపల గ్రామ సమీపంలోని గుండం మల్లికార్జునస్వామి ఆలయం వద్ద, సంజామల మండలంలోని అక్కంపల్లె సమీపంలో ఉన్న నయనాలప్ప కేత్రం వద్ద ఎడ్ల బండలాగుడు పోటీలు నిర్వహించారు. ఆయా చోట్ల ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పాల్గొని పోటీలను ప్రారంభించారు. అంతకుముందు స్వామి అమ్మవార్లను దర్శించుకుని పూజలు చేశారు. ఆయా కార్యక్రమాల్లో జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ మల్కిరెడ్డి వెంకట సుబ్బారెడ్డి, జిల్లా వైఎస్సార్‌సీపీ ప్రచార కార్యదర్శి సిద్దంరెడ్డి రామ్మోహన్‌రెడ్డి, ఎంపీపీ మానస వీణ పసుపల సర్పంచ్ మోహన్‌బాబు, వైఎస్సార్‌సీపీ నాయకులు జనార్దన్‌రెడ్డి, చల్లా సూర్య ప్రకాష్‌రెడ్డి, కాటసాని తిరుపాల్‌రెడ్డి, ఆలయ ధర్మకర్త రాజేశ్వరప్ప తదితరులు పాల్గొన్నారు.



ఉచిత వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

విజేతల యజయాలకు నగదు బహుమతులు అందజేశారు. సంజామల మండల పరిధిలోని అక్కంపల్లె గ్రామ సమీపంలో వెలసిన నయనాలప్ప క్షేత్రంలో మానవత స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ మల్కిరెడ్డి వెంకట సుబ్బారెడ్డితో కలిసి ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో మానవత స్వచ్ఛంద సంస్థ సభ్యులు మూర్తి పాల్గొన్నారు.

డోన్ టౌన్: కార్తీక మాసం చివరి సోమవారాన్ని పురస్కరించుకుని పట్టణంలోని శివాలయాలు శివ నామస్మరణతో మారుమ్రోగాయి. భక్తులు పాతబుగ్గ శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలతో పాటు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పట్టణ పోలీసు స్టేషన్ సమీపంలోని సాంబ శివాలయంలో సాయిత్రం మహిళలు శివలింగాకారంలో జ్యోతులు వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు.

కిక్కిరిసిన ముచ్చట్ల..

బేతంచెర్ల: కార్తీకమాసం కడ సోమవారాన్ని పురస్కరించుకుని హెచ్ కొట్టాల సమీపాన ముచ్చట్ల భ్రమరాంభ, మల్లికార్జునస్వామి ఆలయం భక్తులతో కిక్కిరిసిపోయింది. పలు గ్రామాల నుంచి భక్తులు తరలి వచ్చి స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు. అలాగే మండల వ్యాప్తంగా శివాలయాల్లో భక్తులు పూజలు నిర్వహించుకున్నారు.



పూజలు చేస్తున్న జెడ్పీచైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి



తిరుణాలకు పోటెత్తిన భక్తులు



సాంబ శివాలయంలో జ్యోతులు వెలిగించి పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

ముక్కోటి ఏకాదశికి మంత్రి బుగ్గనకు ఆహ్వానం





ముక్కోటి ఏకాదశి ఉత్సవాల వాల్ పోస్టర్లను విడుదల చేస్తున్న మంత్రి బుగ్గన, ఆలయ ఈఓ, చైర్మన్

బేతంచెర్ల: మండల పరిధిలోని మద్దిలేటి నరసింహ స్వామి ఆలయంలో ఈనెల 21 నుంచి 23 వరకు జరిగే ముక్కోటి ఏకాదశి ఉత్సవాల ఆహ్వాన పత్రికను మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డికి ఈఓ పాండురంగారెడ్డి, చైర్మన్ రామచంద్రుడు అందజేశారు. వారు సోమవారం మంత్రి బుగ్గనను ఆయన స్వగృహంలో కలిసి ఉత్సవాలకు హాజరుకావాలని ఆహ్వానించారు. అనంతరం ముక్కోటి ఏకాదశి ఉత్సవాల వాల్ పోస్టర్లను మంత్రి బుగ్గన ఆవిష్కరించారు.

మంత్రి బుగ్గనను కలిసిన లయన్స్ క్లబ్ కార్యవర్గం

మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డిని లయన్స్ క్లబ్ నూతన అధ్యక్ష, కార్యదర్శులు కల్కి సతీష్, రాజు, వ్యవస్థాపక అధ్యక్షులు మురళీకృష్ణతో పాటు కార్యవర్గ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి దుశ్శాలువా పూలమాలలతో సత్కరించారు. అలాగే భవానీ మాలధారులు, పలువురు మంత్రిని కలిశారు.

విద్యార్థులకు అభినందన


స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు ఈనెల 5 నుంచి 7వ తేదీ వరకు ఉమ్మడి జిల్లా స్థాయిలో నిర్వహించిన చెస్,400, 800, 200 మీటర్ల పరుగు పందెం, లాంగ్ జంప్, షార్ట్‌పుట్, వాలీబాల్ పోటీలలో ప్రతిభ కనబరచడంతో వారిని మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాజేష్ ఉన్నారు.

ఇస్రో సైంటిస్టుకు అభినందన..

బేతంచెర్లకు చెందిన డాక్టర్ సలీంబాషా ఇస్రోలో శాస్త్రవేత్తగా సేవలు అందిస్తున్నారు. సోమవారం మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి డాక్టర్ సలీంబాషా ఇంటి వద్దకు వెళ్లి అభినందించారు. డాక్టర్ సలీంబాషా ఇస్రోలోలీడ్ సైంటిస్టుగా కృషి చేయడం మండలానికే గర్వకారణమన్నారు.

కాలనీలను సందర్శించిన మంత్రి బుగ్గన

సంజీవనగర్, జంగాలపేట, హనుమాన్ నగర్ కాలనీలను మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి సందర్శించారు. ఆయా కాలనీ వాసుల సమస్యలు తెలుసుకుంటూ.. ఇప్పటి వరకు చేసిన అభివృద్ధిని వివరించారు. వచ్చే నెలలో గోరుకల్లు రిజర్వాయర్ ద్వారా ఇంటింటికి శుద్ధమైన నీరు అందజేస్తామని హామీ ఇచ్చారు. కాలనీల్లో నెలకొన్న సమస్యలను త్వరగా పరిష్కరించాలని నగర పంచాయతీ కమిషనర్ రమేష్‌బాబు, చైర్మన్ చలంరెడ్డికి సూచించారు. ఆయన వెంట తహసీల్దార్ నరేంద్రనాథ్‌రెడ్డి, ఎంపీడీఓ వెంగన్న, వార్డు కౌన్సిలర్లు చింతల నాగిరెడ్డి, మహేశ్వరీ, నాగజ్యోతి తదితరులు పాల్గొన్నారు.



సంజీవ్‌నగర్‌లో స్థానికులతో మాట్లాడుతున్న మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి

ఎల్లో మీడియా దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలి



మాట్లాడుతున్న యువ నేత బుగ్గన అర్జున్‌రెడ్డి

డోన్: ఎల్లో మీడియా దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి తనయుడు, వైఎస్సార్‌సీపీ నాయకుడు బుగ్గన అర్జున్‌రెడ్డి పార్టీ సోషల్ మీడియా వారియర్స్‌కు సూచించారు. స్థానిక సాయిశ్రీ ఫంక్షన్‌హాల్‌లో సోమవారం జరిగిన సోషల్‌మీడియా వారియర్స్ ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు. నాలుగున్నరేళ్ల కాలంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో జరుగుతున్న అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాల గురించి విస్తృత ప్రచారం చేయాలన్నారు. సుపరిపాలన అందిస్తున్న వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంతో పాటు ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డిపై బురదజల్లేందుకు ప్రయత్నిస్తున్న ఎల్లో మీడియా కుట్రలను సమర్థవంతంగా తిప్పి కొట్టాలన్నారు. నాలుగున్నరేళ్ల కాలంలో జరిగిన ప్రతి అభివృద్ధి పనిని సోషల్‌మీడియా ద్వారా ప్రజలకు తెలియజెప్పాలన్నారు. సమావేశంలో వైఎస్సార్‌సీపీ నాయకులు నితిన్ రెడ్డి, నియోజకవర్గ సోషల్‌మీడియా కన్వీనర్ దినేష్‌గౌడ్, ప్యాపిలి మాజీ జెడ్పీటీసీ దిలిప్ చక్రవర్తి, మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ మల్లెంపల్లె రామచంద్రుడు, పార్టీ బీసీ విభాగం జిల్లా అధ్యక్షులు పోస్టు ప్రసాద్, పార్టీ పట్టణ అధ్యక్షులు కురుకుంద హరి, మున్సిపల్‌వైస్ చైర్మన్ జాకీర్‌హుసేన్‌తో పాటు ప్యాపిలి, డోన్, బేతంచెర్ల మండలాల సోషల్‌మీడియా వారియర్స్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే చొరవతో రహదారి సమస్య పరిష్కారం

కోవెలకుంట్ల: ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి చొరవతో రహదారి సమస్య సోమవారం పరిష్కారమైంది. స్థానిక ఏపీజీబీ బ్యాంకు నుంచి గాంధీ నగర్‌కు వెళ్లే రస్తా తనకు సంబంధించిందని మల్లారెడ్డి అనే వ్యక్తి రెండు రోజుల క్రితం రోడ్డుకు అడ్డంగా గోడ నిర్మిస్తుండగా కాలనీ వాసులు అడ్డగించారు. ఈ విషయమై వివాదం తారాస్థాయికి చేరుకోవడంతో ఎమ్మెల్యే కలుగజేసుకుని సమస్యను సామరస్యంగా పరిష్కరించారు. దీంతో పంచాయతీ అధికారులు గోడను జేసీబీతో తొలగించారు.

ఒప్పందపత్రం తీసుకోకపోవడంతోనే సమస్య..

గాంధీ నగర్ కాలనీకి అప్పట్లో సీసీ రోడ్డు వేసే సమయంలో ఇంటి యజమానితో ఒప్పంద పత్రం తీసుకోకపోవడంతోనే సమస్య తలెత్తిందని ఉపసర్పంచ్ జీసీఆర్ సూర్యనారాయణరెడ్డి అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అప్పట్లో ఇంటి యజమాని నుంచి పంచాయతీ పాలకవర్గం అండర్ టేకింగ్ లెటర్ తీసుకుని ఉంటే ప్రస్తుతం రోడ్డుకు అడ్డంగా గోడ కట్టే పరిస్థితి ఉండేది కాదన్నారు. దీన్ని కొందరు రాజకీయం చేయాలని చూసినా.. ఎమ్మెల్యే చొరవతో సామరస్యంగా పరిష్కారమైందన్నారు. సమావేశంలో సీనియర్ న్యాయవాది ప్రేమ్‌నాథ్, వార్డుమెంబర్లు నాగేష్, షరీఫ్ పాల్గొన్నారు.



రోడ్డుకు అడ్డుగా నిర్మించిన గోడను జేసీబీతో తొలగిస్తున్న దృశ్యం

పథకాలను సద్వినియోగం చేసుకోండి



యాత్రకు స్వాగతం పలుకుతున్న సర్పంచ్, అధికారులు

బేతంచెర్ల: పథకాలను సద్వినియోగం చేసుకోవాలని గోరుమానుకొండ, సీతారామాపురం సర్పంచులు కోడె వెంకటేశ్వర్లు, చిట్టి వేణుగోపాలు రెడ్డి సూచించారు. సోమవారం మండల పరిధిలోని గోరుమానుకొండ, సీతారామాపురం గ్రామాల్లో ప్రత్యేక అధికారి అజయ్‌కుమార్, ఎంపీడీఓ వెంగన్న, ఈఓఆర్డీ వెంకటరంగనాయక్ ఆధ్వర్యంలో వికసిత్ భారత్ సంకల్పయాత్ర నిర్వహించారు. ఈసందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త ఆధ్వర్యంలో అమలవుతున్న సంక్షేమ పథకాలను పెద్ద స్క్రీన్‌పై ప్రజలకు అవగాహన కల్పించడమే కాకుండా ఉచిత గ్యాస్ కనెక్షన్లను మహిళలకు అందజేశారు. ముందుగా వికసిత్ భారత్ సంకల్పయాత్ర వాహనంకు స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఏఓ కిరణ్‌కుమార్, ఎంఈఓ సోమశేఖర్, ఏపీఓ శేషన్న, ఎంపీటీసీ రామనాథం పాల్గొన్నారు.

రాబర్ట్ కోచ్ సేవలు చిరస్మరణీయం

డోన్ టౌన్: క్షయ వ్యాధికి కారణమైన మైక్రోబ్యాక్టీరియా టూబర్ క్లోసిస్‌ను కనుగొన్న డాక్టర్ రాబర్ట్ కోచ్ సేవలు చిరస్మరణీయమని ప్రభుత్వ వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ మహ్మద్ హనీఫ్ అన్నారు. రాబర్ట్ కోచ్ జయంతిని పురస్కరించుకుని సోమవారం ప్రభుత్వ ఆసుపత్రిలో ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సామాజిక కార్యకర్త మమ్మద్ రఫి, డాక్టర్లు రాజశేఖర్, సుకుమార్, యమున, కళ్యాణ్, భవ్య, హెడ్‌నర్సు మంజుల పాల్గొన్నారు.

వసతి గృహం ఇన్‌చార్జ్‌పై ఫిర్యాదు

డోన్ టౌన్: బీసీ బాలికల ప్రీమెట్రిక్ వసతి గృహం ఇన్‌చార్జ్ మేరీపై పలు విద్యార్థి సంఘాలు సోమవారం స్పందన కార్యక్రమంలో తహసీల్దార్ విద్యాసాగర్‌కు ఫిర్యాదు చేశాయి. సమయ పాలన పాటించడం లేదని, బాలికల వసతి గృహంలో నిబంధనలకు వ్యతిరేకంగా మహిళకు బదులు జెంట్‌ను ట్యూటర్‌గా నియమించిందని, అతడికే అనధికార వార్డెన్ బాధ్యతలు అప్పజెపట్టడంతో రాత్రి వేళల్లో బాలికలు తీవ్ర ఇబ్బందికి గురవుతున్నారని వివరించారు. ఇదే విషయాన్ని సంక్షేమ అధికారి నర్సయ్య దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని, ఇప్పటికైనా విచారణ జరిపి వసతి గృహం ఇన్‌చార్జ్‌పై చర్యలు తీసుకోవాలని వారు వినతిపత్రం అందజేశారు.



తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు

తక్షణ సాయం అందజేత

డోన్: మండలంలోని దొరపల్లె గ్రామానికి చెందిన మంగలి మురళి(35) సోమవారం మృతి చెందడంతో వైఎస్సార్ బీమా తక్షణ సాయంగా అంత్యక్రియల కోసం ప్రభుత్వం రూ.10 వేలు మంజూరు చేసింది. మృతుని కుటుంబ సభ్యులకు సర్పంచ్ గంగాదేవీ, మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ మల్లెంపల్లె రామచంద్రుడు, పంచాయతీ కార్యదర్శి రవిచంద్ర, వైఎస్సార్‌సీపీ నాయకులు చిరంజీవులు రూ.10వేల మొత్తాన్ని అందజేశారు.



నగదు అందజేస్తున్న దృశ్యం

నేడు డయల్ యువర్ డీఎం

కోవెలకుంట్ల: స్థానిక ఆర్టీసీ డిపోలో మంగళవారం డయల్ యువర్ డీఎం కార్యక్రమం నిర్వహించనున్నట్లు డిపో మేనేజర్ తిరుపతయ్య సోమవారం తెలిపారు. డిపో పరిధిలోని ఆయా రూట్లలో తిరిగే బస్సు సర్వీసులపై సూచనలు, సలహాలు, ఫిర్యాదులు అందజేయాలన్నారు. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు 9959225798 నంబర్‌కు ఫోన్ చేసి సమస్యలు తెలియజేయాలన్నారు.

ఓహెచ్‌ఎస్‌ఆర్ ట్యాంకు పనుల పరిశీలన



ట్యాంక్ పనులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

బనగానపల్లె రూరల్: మండలంలోని యాగంటిపల్లె గ్రామంలో జల్‌జీవన్ పథకం కింద రూ.32 లక్షలతో నిర్మిస్తున్న ఓహెచ్‌ఎస్‌ఆర్ ట్యాంకు పనులను ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సోమవారం పరిశీలించారు. పనులు త్వరగా పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్‌కు సూచించారు. ఆయన వెంట వైఎస్సార్‌సీపీ గ్రామ నాయకులు శివప్రసాదరెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డి, కళాధర్‌రెడ్డి సుధాకర్‌రెడ్డి, ఎస్ శివరాంరెడ్డి, సర్వేపలి శివారెడ్డి, సర్వేపల్లి వెంకట్‌రెడ్డి మారం ఈశ్వరయ్య ఉన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

డోన్ రూరల్: మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఏఐటీయూసీ జిల్లా కార్య నిర్వహణ అధ్యక్షులు లక్ష్మీనారాయణ, డోన్ నియోజకవర్గ కార్యదర్శి లబ్బాస్ డిమాండ్ చేశారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో సోమవారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపల్ కార్యాలయంలో ఔట్‌సోర్సింగ్ కింద పనిచేస్తున్న కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలన్నారు.

సదస్సు విజయవంతం చేయాలి



కరపత్రాలను విడుదల చేస్తున్న సీపీఐ నాయకులు

బనగానపల్లె రూరల్: ఈనెల 13న డోన్ పట్టణంలో జరిగే రాష్ట్రస్థాయి గొర్రెల పెంపకందారుల సదస్సును విజయవంతం చేయాలని సీపీఐ జిల్లా అధ్యక్షులు రంగనాయుడు గొర్రెల పెంపకందారులను కోరారు. సోమవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో సదస్సు కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మాదిరిగా ఏపీలోనూ గొర్రెల పెంపకందారులకు 90 శాతం సబ్సిడీతో రూ.2 లక్షల రుణం మంజూరు చేయాలని, గొర్రెలు మేకల సంరక్షణకు సీజనల్ వారిగా వ్యాక్సిన్ అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. పలు సమస్యలు చర్చించేందుకు ఏపీ రైతు సంఘం అధ్యక్షులు పి.రామచంద్రయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, చేతివృత్తిదారుల సమైక్య నాయకులు కే రామాంజనేయలతో పాటు పలువురు హాజరవుతారన్నారు. జిల్లాలోని గొర్రెల పెంపకందారులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో సీపీఐ మండల కార్యదర్శి సుబ్బారెడ్డి, ఏఐటీయూసీ నాయకులు శివబాలకృష్ణ, ప్రజానాట్యమండలి కార్యదర్శి శివయ్య తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి అంగన్‌వాడీల నిరవధిక సమ్మె

డోన్ టౌన్: అంగన్‌వాడీల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర వ్యాప్తంగా మంగళవారం నుంచి నిరవధిక సమ్మె చేపట్టనున్నట్లు ఏపీ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షురాలు శోభారాణి, సీఐటీయూ జిల్లా కార్యదర్శి శివరామ్, మండల అధ్యక్షుడు రామాంజనేయులు, ప్రజా నాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి కోయిలకొండ నాగరాజు తెలిపారు. స్థానిక ఐసీడీఎస్ కార్యాలయంలో సోమవారం వారు సమావేశమై సమ్మెపై చర్చించారు.

నేడు కార్తీక దీపోత్సవం

బేతంచెర్ల: పట్టణ సమీపంలో కొలుములపల్లె రహదారిలో వెలసిన చౌడేశ్వరి మాత ఆలయలో కార్తీక మాస కడ మంగళవారం పురస్కరించుకొని కార్తీక దీపోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు హుసేన్ రెడ్డి, సుబ్బారెడ్డి తెలిపారు. అమ్మవారి కార్తీక దీపోత్సవంలో భక్తులు పాల్గొనాలన్నారు.